# శ్రీచెంగాళమ్మకు బాలాత్రిపురసుందరి అలంకారం

సూళ్లూరుపేట, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త: సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమాత పరమేశ్వరి దేవి దేవస్థానంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రులలో భాగంగా శ్రీబాలా త్రిపురసుందరి అలంకారంతో అమ్మవారు శనివారం భక్తులకు దర్శనమిచ్చింది. అలంకారానికి శ్రీసిటీ ఎండి రవీంద్ర సన్నారెడ్డి, మమత దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. దేవస్థానం ప్రాంగణంలోని యాగ మండపంలో వేదపండితుల మంత్రోచ్ఛరణలతో నిర్వహించిన చండీయాగానికి చిట్టేటి పెరుమాళ్లు, గోవిందమ్మ దంపతులు ఉభయకర్తలుగా ఉన్నారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఒంగోలుకు చెందిన శ్రీనళినిప్రియ నృత్య నికేతన్ వారిచే శ్రీచెంగాళమ్మ చరితం నృత్యరూపకం ఆకట్టుకుంది. శ్రీకాళహస్తికి చెందిన అలేఖ్య బృందంచే


బాలాత్రిపురసుందరి అలంకారంలో శ్రీచెంగాళమ్మ

ఏర్పాటు చేసిన భరతనాట్య ప్రదర్శన అలరించింది. అమ్మణ్ణికి ప్రతినిత్యం పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి సమర్పిస్తున్న సారెల్లో భాగంగా కెఆర్ పాలెం, దేగలపాలెం, సోనియాగాంధీనగర్, బాపూజీకాలనీల నుంచి భక్తులు అమ్మణ్ణికి మేళతాళాలు, బాణాసంచా వేడుకలతో సాంప్రదాయబద్ధంగా సారె సమర్పించారు. శ్రీ నాగేశ్వరస్వామి దేవస్థానంలో పార్వతీదేవికి శ్రీమోహినిదేవి అలంకారం చేశారు. అలంకారానికి శ్రీ ఆనందనాయుడు, భవాని దంపతులు ఉభయకర్తలుగా ఉన్నారు. చెంగాళమ్మ దేవస్థానంలో సహాయ కమిషనర్ బి.ప్రసన్నలక్ష్మి, శ్రీనాగేశ్వరస్వామి దేవస్థానంలో ఆలయ ఛైర్మన్ తాటిపర్తి ఆదినారాయణరెడ్డి పర్యవేక్షణలో కార్యక్రమాలు జరిగాయి.




# గూడూరును జిల్లా చేయండి: ఎమ్మెల్సీ బల్లి

వెంకటగిరి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త: గూడూరును జిల్లాగా చేయాలని ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి మల్లెలో గూడూరును జిల్లాగా చేయాలని ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి మండలిలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో జిల్లాలు మండలాలు పేర్లు మార్పులు చేర్పుల కోసం, చర్యలు అధ్యాయనం కోసం ప్రభుత్వం మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలు మండలాలు నిర్ణయించే ముందు స్థానిక ప్రాంతం జరిగిందన్నారు చారిత్రక, సాంస్కృతిక నేపథ్యాన్ని పరిగణలోకి తీసుకొని సామాజిక, ఆర్థిక అభివృద్ధి కోసం అంతరాలు లేని విధంగా ప్రాంతాలను నిర్దేశించాలని ప్రభుత్వం సూచించిందని తెలిపారు. ఈ విధంగా చూస్తే జిల్లా


మండలిలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ

కేంద్రంగా ఏర్పాటు చేయుటకు గూడూరు పట్టణానికి అన్ని అర్హతలు ఉన్నాయి అని తెలిపారు. గూడూరు పట్టణం ప్రధాన కేంద్రంగా సౌత్ సెంట్రల్ రైల్వే మరియు సదరన్ రైల్వే కలుపుతూ గూడూరు రైల్వే జంక్షన్ ఉందని, కృష్ణపట్నం పోర్టులోని సౌత్ పోల్ బెర్తులన్నీ గూడూరు నియోజకవర్గంలో ఉన్నాయని తెలిపారు. గూడూరు పట్టణం ఎన్‌హెచ్ 5 అనుకొని ఉంటుందని తెలిపారు. గంట ప్రయాణంలో రేణిగుంట విమానాశ్రయం సౌకర్యం ఉంటుందని తెలిపారు. చెన్నై బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ క్రింద ఉన్న 10,500 ఎకరాలు భూమి కూడా గూడూరు నియోజకవర్గంలో ఉందని తెలిపారు. తక్షణమే జిల్లా కేంద్రంగా ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయుటకు భవనాలు మరియు ప్రభుత్వ భూములు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇప్పుడు గూడూరు నియోజకవర్గం తిరుపతి జిల్లా అయిన తర్వాత తీరప్రాంత గ్రామాలకు 120 నుండి అయిన తర్వాత 150 కిలోమీటర్లు దూరంలో ఉంది. ఇక్కడ నుండి ప్రజలు వెళ్లి వారి సమస్యలు చెప్పుకోవాలంటే చాలా అసౌకర్యంగా, సామాన్యులకు ఆర్థిక ఇబ్బందిగా ఉందని, కావున గూడూరు నియోజకవర్గ ప్రజల అభీష్టం మేరకు, గూడూరు జిల్లా కేంద్రం కాని పక్షంలో జిల్లా నుండి మార్చి, నెల్లూరు జిల్లాలో కలపవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

# మహాలక్ష్మిదేవి అలంకారంలో... ముత్యాలమ్మ తల్లి


అనంత మోహిని దేవి ఆలంకారం

చిల్లకూరు, సెప్టెంబర్ 27 ప్రభాత వార్త: దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మండలంలోని తూర్పు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. నాయి ఆరవరోజు ఉదయం గణపతి పూజ చండీ పారాయణం నవగ్రహ మండపారాధన నిర్వహించారు. సాయంత్రం సహస్రనామార్చన అనం తమోహిని దేవి అలంకారంలో ముత్యాలమ గజ వాహనంపై కొలువదీరి భక్తులకు దర్శనమిచ్చారు. మాడవీధుల్లో మంగళ వాయిద్యాలు నడుమ ఘనంగా ఊరేగింపు నిర్వహించారు ఈ కార్యక్రమాలకు ఉభయ దాతలుగా నాయుడుపేట పట్టణానికి చెందిన పోతిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి వ్యవహరించారు. అదేవిధంగా కలవకుండా గ్రామంలో కొండపై వెలిసి ఉన్న శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయంలో ఆదిలక్ష్మి అమ్మవారి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు శనివారంఉదయం సాముహికంగా కుంకుమార్చన నిర్వహించారు సాయంత్రం సంతానలక్ష్మి అలంకారంలో ఆదిలక్ష్మి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాలకు వివేకర్తలుగా కలవకుండా గ్రామానికి చెందిన సుధాకర్ నీరజ దంపతులు వ్యవహరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శించుకుని తీర్థప్రసాద్ స్వీకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ ఛైర్మన్ కందల అర్చన, ఈవోలు కె నవీన్ కుమార్, రవి కృష్ణ ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

# శ్రమించి అలసిన వారికి విజ్ఞాన యాత్రలతో ఉల్లాసం

**- పర్యాటక రంగ అభివృద్ధి లక్ష్యంగా అడుగులు**
**- ప్రపంచ పర్యాటక దినోత్సవంలో 2కె మారథాన్ రన్‌ను జెండా ఊపి ప్రారంభించిన ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**




చిత్తూరు, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త: దయనందిన జీవితంలో ప్రతి రోజు శ్రమించి ప్రజలు, విద్యార్థులు అలసిపోతారని వీరికి విజ్ఞాన, విహార యాత్రలు నూతన ఉత్సాహంను నింపుతాయని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకుని శనివారం చిత్తూరు గాంధీ సర్కిల్ నుండి మెసానికల్ గ్రౌండ్ వరకు 2కె మారథాన్ రన్‌ను ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు జెండా ఊపి ప్రారంభించారు. 2కె మారథాన్ రన్ అనంతరం మెసానికల్ గ్రౌండ్‌లో విద్యార్థులను ఉద్దేశించి ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లో, పెద్దవారు వృత్తి, వ్యాపార పరంగా తీరిక లేని జీవనం గడుపుతూ అలసిపోయి విసుగెత్తిపోతుంటారని వీరికి విజ్ఞాన, విహార యాత్రలు నూతన ఉత్సాహంను అందిస్తాయన్నారు. టూరిజం అభివృద్ధి జరిగితే స్థానికంగా ఉపాధి కలుగుతుందని, స్థానిక ప్రజలకు, రాష్ట్రానికి ఆదాయం లభిస్తుందన్నారు. ప్రపంచంలో స్విట్జర్లాండ్, న్యూజీలాండ్ లాంటి దేశాలతో పాటు మన దేశంలో కాశ్మీర్, కేరళ, గోవా లాంటి రాష్ట్రాలు పర్యాటక రంగం ద్వారా అధిక శాతం ఆదాయం పొందుతున్నాయన్నారు. విద్యార్థులకు యాత్రలు చేయడం ద్వారా తరగతి గదుల్లో చదువుకున్న పాఠాలతో పాటు మరింత జ్ఞానం పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధికారి బాలాజీ, సమగ్ర శిక్షా ఎపిసి వెంకటరమణారెడ్డి, రాష్ట్ర ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ బాబు, చిత్తూరు వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వభూపాలుడుగా... నందనందనుడు

తిరుమల, సెప్టెంబర్27 ప్రభాతవార్తప్రతినిధి: బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు శనివారంరాత్రి నవనీతకృష్ణుడి అలంకారంలో ఉభయదేవేరులతో కలసి శ్రీమలయప్పస్వామి సర్వభూపాల వాహనంపై భక్తులకు దర్శనమిచ్చాడు. దేవాదిదేవుడు శ్రీనివాసుడు రాజాధిరాజు కావడంలో ఆశ్చర్యంలేదు. భూపాలుడు అంటే రాజుఅని, సర్వభూపాలుడు అంటే అందరురాజులు అని అర్థం. విష్ణత్వం లేనివాడు రాజుకాలేదు. రాజులందరూ భగవంధంశం కలవారే. తూర్పుదిక్కుకు ఇంద్రుడు, ఆగ్నేయానికి అగ్ని, దక్షిణాదికి యముడు, నైరుతికి నిర్భృతి, పశ్చిమానికి వరుణుడు, వాయువ్యానికి వాయువు, ఉత్తరానికి కుబేరుడు, ఈశాన్యానికి పరమేశ్వరుడు, అష్టదిక్పాలుకులై విరాజిల్లుతున్నారు. ఈ దిక్పాలకు లందరూ స్వామిని సుప్రభాత సేవలో సేవిస్తారని అణ్ణన్‌స్వామి తెలిపారు. నవనీతకృష్ణుడ్ని సర్వభూపాల వాహనాన్ని వీక్షిస్తే భక్తకోటికి తగిన రాజ్యసుఖప్రాప్తి తప్పక కలుగుతుందని ప్రాశస్త్యం. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, దివాకర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నరేశ్, శాంతారాం, టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్ దంపతులు, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, సివిఎస్‌ఓ మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.


సర్వభూపాల వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చిన స్వామివారు



## ఏమి భాగ్యమో శ్రీనివాసా!



తిరుమల, సెప్టెంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి: కొండపై జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో అధికార దర్పం చూపకుండా స్వామిసేవకుడిగా ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్ భక్తులతో, కళాకారులతో మమేకమై తానూ స్వామి సేవకుడినేనని తన ప్రదర్శనతో చెబుతున్నాడు. శనివారం ఉదయం వాహనసేవలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు కత్తి,డాల్ చేతపట్టుకున్నాడు. టిటిడి ఈఓ అనిల్ కుమార్ సింఘాల్, బోర్డు సభ్యుడు, తుడ ఛైర్మన్ సి.దివాకర్‌రెడ్డి ఇద్దరూ జానపదనృత్యం వాయిద్యసేవ చేశారు. స్వయంగా ఇద్దరూ మెడలకు వాయిద్యాలను తగిలించుకుని స్వామికి తన్మయత్వంగా సేవచేశారు. కళాకారులతో కలసి దివాకరుడు నృత్యం చేశాడు




రాయలసీమ రంగస్థలి కళాసంస్థ
చైర్మన్ : గుండాల గోపీనాథరెడ్డి
మరియు కళాకారులు
తొండమనాటి సుబ్రహ్మణ్యంరెడ్డి
కె.ఎస్.రాజా
తిరుపతి నగరం.

# గాయత్రిదేవిగా దర్శనమిచ్చిన మరగదాంభిగ

కాణిపాకం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీమరగదాంభిగా సమేత మణికంఠేశ్వరాలయంలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజు శనివారం మరగదాంభిగా అమ్మవారు శ్రీగాయత్రిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్ ఆధ్వర్యంలో అర్చక స్వాములు స్వామి, అమ్మవార్ల మూలవిరాట్‌లకు ఉదయం ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి దూపదీప నైవేద్యాలను సమర్పించారు. అనంతరం అమ్మవారిని శ్రీగాయత్రిదేవిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఈసందర్భంగా భక్తులు అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించి మొకు ౖలు తీర్చుకున్నారు. అలాగే సాయంత్రం ఆలయ మండపంలో అమ్మవారికి సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. అలాగే రాత్రి అలంకరించిన అమ్మవారిని ప్రత్యేక పల్లకిపై వుంచి మంగళవాయిద్యాల నడుమ కాణిపాకం పురనవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, వేదపండితులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.







గమనిక : దసరా మహోత్సవాలలో ఉభయదారులుగా నమోదు చేసుకొన్న భక్తులు ఉ॥ 6.30ని॥లకు దేవస్థానము వద్దకు చేరుకొనవలసినదిగా కోరుచున్నాము. 2. భక్తాదులకు దసరా నవరాత్రుల పర్వదినముల సందర్భముగా అల్పాహారం మరియు భోజన వసతి కలదు.
వివరములకు : 9701181903, 9490056144, 9000079284, 7013534222, 955039098

# గరుడ వాహనంపై శ్రీ మూలస్థాన ఎల్లమ్మ



శ్రీ నారాయణి అలంకరణలో సాక్షాత్కారం

చంద్రగిరి, అక్టోబర్ 27 ప్రభాతవార్త: శ్రీ నారాయణి అలంకరణలో శ్రీ మూలస్థాన ఎల్లమ్మ గరుడ వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చి అనుగ్రహించారు. సత్యప్రమాణాలకు నెలవై కొలువుదీరిన శ్రీ మూలస్థాన ఎల్లమ్మ వారి దేవీ నవరాత్రి మహోత్సవాలను దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ ఛైర్మన్ మొక్కల చంద్రశేఖర్‌రెడ్డి పాలక మండలి, ఈఓ మమత పర్యవేక్షణలో వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆలయ అర్చకులు సూరిస్వామి శనివారం అమ్మవారికి వేకువజామున అభిషేకం జరిపించారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవమూర్తిని ఆలయ అర్చకులు అమ్మవారిని వివిధరకాల పుష్పాలు, బంగారు ఆభరణాలతో విశేష అలంకరణ గావించి గరుడ వాహనంపై అధిష్టింపజేసి ఊరేగించారు.



Hearty Welcome
to the Devotees on this Auspicious Day of
Annual **BRAHMOTSAVA GARUDA SEVA** at TIRUMALA
**State Bank of India**
THE BANKER TO EVERY INDIAN
**Avail HOUSE, CAR, GOLD & SME LOANS at affordable competitive Rate of Interest**
**Contact Persons:**
Car Loan : 9908926260 Home Loan : 7337334433 SME Loan: 9866485104



## కన్యకాపరమేశ్వరికి బాలాత్రిపురసుందరి అలంకారం



సూళ్లూరుపేట, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

సూళ్లూరుపేటలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రులలో భాగంగా అమ్మవారికి శ్రీబాలా త్రిపురసుందరి అలంకారం చేశారు. శనివారం అమ్మణ్ణికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. గర్భాలయంలో అమ్మ వారికి బంగారుచీరను అలంకరించారు. కుప్పం సుబ్రహ్మణ్యంశెట్టి జ్ఞాపకార్థం ఆయన భార్య, కుమారుడు ఉభయకర్తలుగా ఉన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శ్రీవాసవీ అమ్మవారికి జీవితచరిత్రను గూడూరుకు చెందిన సోలేటి విష్ణుమోహిత భక్తిపూర్వకంగా వివరించారు. ప్రసాద ఉభయకర్తలుగా కాళంగి శ్రీనివాసులు వ్యవహరించారు.

## 6వ రోజు నవరాత్రి శోభ.. విశేష అలంకరణలో అమ్మవారు

కోట, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



కోట మండలంలో దసరా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగు తున్నాయి. శనివారం 6వ రోజు అమ్మవారు వివిధ అలంకరణల్లో కొలువై భక్తులకు దర్శనమిచ్చారు. కోటలోని వైష్ణవి దుర్గాదేవి అమ్మవారు శ్రీలలిత త్రిపుర సుందరిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. గూడలిలోని రామలింగ చాముండేశ్వరిదేవి లలిత త్రిపురసుందరిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. కోటలోని కన్యకాపరమేశ్వరిదేవి అన్నపూర్ణదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

## కోటలో ఆక్రమణలు తొలగింపు

కోట, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

కోటలోని పాత మాంసం మార్కెట్ శిథిలావస్థకు చేరుకుంది. ఈ నేపథ్యంలో శనివారం కొంతమంది బేల్దారులు ఆ స్థలంలో నిర్మాణాలు చేపట్టారు. సమాచారం తెలుసుకున్న తహశీల్దార్ కె.జయజయరావు సంఘటన స్థలానికి వెళ్లి నిర్మాణాలను అడ్డుకున్నారు. ఎవరైనా ఈ స్థలంలో అక్రమంగా నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తహశీల్దార్‌తో పాటు అన్ని శాఖల అధికారులు, విఆర్ఓలు ఉన్నారు.

## మంత్రి అచ్చెన్నాయుడిని కలిసిన కోట టీడీపీ నాయకులు

కోట, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడిని శనివారం విజయవాడలో గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో వాకాడు ఎఎంసి ఛైర్మన్ ప్రమీల, జిల్లా తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్య క్షులు షేక్ జలీల్ అహ్మద్, ఎంపిటిసి దారా సురేష్, వెంకన్నపాలెం సర్పంచ్ మధుయాదవ్, నెల్లూరుపల్లి కొత్తపాలెం జలసంఘం అధ్యక్షులు నెల్లూరు మోహ న్‌రెడ్డి, ఇతర నాయకులు కలిశారు. అభివృద్ధి పనులపై మంత్రికి వినతిపత్రం అందజేశారు.

## కొత్తపట్నంలో ఉచిత వైద్యశిబిరం

కోట,సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటాయిని తెదేపా ఎస్సీ సెల్ గూడూరు నియోజకవర్గ నాయకులు చెంగలరావు అన్నారు.మండల పరిధిలోని కొత్తపట్నం గ్రామంలో శనివారం స్వస్థనారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెంగల్‌రావు మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందన్న సంకల్పంతో ప్రధాని మంత్రి స్వస్థనారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ భువనేశ్వరి తిరుమూరు మురళి, కావలి అనోక్ ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కవిత, తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వేను అడ్డుకున్న గ్రామస్తులు

వాకాడు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

మండలంలోని ఏడు గ్రామాలలో ఉన్న భూములు సర్వే చేస్తున్న అధికారులు గ్రామస్తులు అడ్డుకున్నారు. మండలంలోని అందలమాల, పాతేటి పాలెం, వాలమేడు, వాగరు, నాంపాడు బిట్టు వన్, జమీన్ కొత్తపాలెం గ్రామాలలో ఉన్నటువంటి భూములను మా గుంట ఆక్వా ఫామ్స్ వద్ద నుండి కెన్సెస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇండస్ట్రియల్ ఏర్పాటు కోసం ప్రభుత్వ సర్వేయర్లు, వీఆర్వోలు భూములలో సర్వే చేస్తుండగా సంబంధించిన గ్రామాల గ్రామస్తులు సర్వేను అడ్డుకోవడం జరిగింది. దీంతో మా గుంట ఆక్వా సిబ్బందితో గ్రామస్తులు కొంతసేపు వాగ్వివాదం జరిగింది. దీంతో రెవెన్యూ సర్వేయర్లు, విఆర్వోలు సర్వే ఆపివేసి ఉన్నతాధికారులు ఆదేశాల మేరకే వచ్చామని చెప్పిన గ్రామస్తులు వినకపోవడంతో సర్వేను ఆపివేశారు. ఈ ఏడు గ్రామాల్లో సుమారు ఒక వెయ్యి రెండు ఎకరాలు పట్టా భూమి ఉంది, దీంతోపాటు మరో వెయ్యి ఎకరాలు ప్రభుత్వ భూములు ఉన్నాయి. మా గుంట ఆక్వా ఫామ్స్‌కు భూములు ఇచ్చామని గ్రామస్తులు అంటున్నారు, మా భూములు మాకు ఇవ్వాలని గ్రామస్తులు బాధ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రధాని మోడీ



వెంకటగిరి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ అయిన తర్వాత దేశం ఎంతగానో అభివృద్ధి చెందిం దని బిజెపి నియోజకవర్గ ఇన్‌చార్జి ఎస్ఎస్ ఆర్ నాయుడు తెలిపారు. ప్రధానిమోడీ జన్మదిన పక్షోత్సవాల సందర్భంగా తాసి ల్దార్, వ్యవసాయ శాఖ కార్యాలయం ఆవర ణలో అధికారులతో కలిసి ఆయన మొక్కలు నాటారు. ఇప్పటివరకు 20వేల తైవాన్ జామ మొక్కలను నాటినట్లు చెప్పారు. అనేక సేవా కార్యక్రమాలు కూడా చేస్తున్నట్లు వివరించారు. జీఎస్టి తగ్గించి పేదలపై భారం లేకుండా చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జీవీ నరసింహారావు, వ్యవసాయ శాఖ అధికారులు సుజాత, ప్రవీణ, తిరుపాలు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పేదల మేలుకోసమే జీఎస్టీ తగ్గింపు - మాజీ ఏఎంసీ ఛైర్మన్ రాజేశ్వరరావు



వెంకటగిరి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేదల కోసం జీఎస్టీని తగ్గించి ఎంతగానో మేలు చేశారని మాజీ ఏఎంసీ ఛైర్మన్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేదల కోసం జీఎస్టీని తగ్గించి ఎంతగానో మేలు చేశారని మాజీ ఏఎంసీ ఛైర్మన్ పులికల్లు రాజేశ్వరరావు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించిందని వెంకటగిరి పట్టణ పురవీధుల్లో టిడిపి నాయకులు ర్యాలీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. జీఎస్టీ తగ్గించడం వల్ల పేదలకు 15000 రూపాయల వరకు లబ్ధి చేకూరిందని తెలిపారు. ముఖ్యంగా మందులపై జిఎస్టి తగ్గించడం వల్ల ప్రజలకు ఎంత కాలం మేలు జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ విశ్వనాథం, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కెవికె ప్రసాద్‌నాయుడు, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్, నాయకులు సత్యనారాయణ, ఆనంద్, వెంకట ముని, నాయకులు నాగరాజు, సురేష్, సత్యనారాయణ, రవి తదితరులు పాల్గొన్నారు.

## మహిళల స్వావలంబనే ప్రభుత్వ ధ్యేయం

పెళ్లకూరు సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :



మండలంలోని బంగారంపేటగ్రామ పంచాయతీ నందు శనివారం తిరుపతి జిల్లాభారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎద్దుల. నరేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో స్వస్థ నారి స్వశక్తి పరి వార్ అభియాన్ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్యం, అభివృద్ధి కొరకు చేపట్టినటువంటి పథకాలను అలాగే కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపు వల్ల పేద ప్రజలకు కలిగే ప్రయోజనాలను పేద ప్రజలకు మహిళలకు అన్ని వర్గాల వారికి అర్థమయ్యే విధంగా వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నరసింహులు, మండల మాజీ అధ్యక్షులు మురళి, మండల జనరల్ సెక్రెటరీ రమణయ్య, వెంకట్, బుజ్జమ్మ, సునీల్ జనసేన నాయకులతో కలిసి పాల్గొనడం జరిగినది

## ప్రభుత్వాలు రైతుల సంక్షేమం మరవకూడదు ప్రిస్కిల్లా

పెళ్లకూరు సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :



నెల్లూరు జిల్లా పరిషత్ కార్యాలయము నందు శనివారం జరిగిన వ్యవసాయ స్థాయి సంఘ సమావేశంలో భాగంగా పెళ్లకూరు మండల జడ్పీటీసీ నన్నం. ప్రిస్కిల్లా తనదైన శైలిలో రైతుల సంక్షేమం గురించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగ అభివృద్ధిలో భాగంగా రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు (యూరియా, పాస్పెట్) అందించాలని, పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించే బాధ్యత ప్రభుత్వాల మీద ఉందని.వైసీపీ ప్రభుత్వ పాలనలో బస్తా దాన్యం 1800నుండి 2500 రూపాయలకు కొనుగోలు చేసే వారని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో బస్తా 1150 రూపాయలకు కొంటున్నారని ఇది దళారుల మాయాజాలమా లేక ప్రభుత్వ బలహీనత ఏదైనాప్పటికీ గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలియజేశారు. పెళ్లకూరు మండలంలో 12 రైతు భరోసా కేంద్రాలు,3 సహకార సంఘాల గోడౌన్లు నిరుపయోగంగా ఉన్నాయన్నారు.మండలంలో వేల ఎకరాల్లో వరి సా,గు చేస్తారని వారికి అవసరమైన విత్తనాలు,ఎరువులు పురుగుమందులు అందుబాటులో లేక రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలియజేశారు.

## గూడూరు డివిజన్

## పోలేరమ్మ గుడిని దేశ స్థాయిలో గుర్తింపు తీసుకొస్తా

- వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి

వెంకటగిరి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



పోలేరమ్మ గుడిని దేశ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తెలిపారు. వెంకటగిరి గ్రామ శక్తి స్వరూపిణి పోలేరమ్మ గుడిలో ఆయన పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ పోలేరమ్మ జాతరను రాష్ట్ర పండుగ అప్పుడు సీఎం జగన్మోహన్ రెడ్డికి చెప్పి చేయించానని తెలిపారు. ఇప్పుడు ప్రతి సంవత్సరం జాతరకు ఏ ప్రభుత్వంలో నిధులు ఇస్తుందని తెలిపారు. 1992 సంవత్సరంలో పోలేరమ్మ ఆలయాన్ని దేవాదాయ శాఖలో అప్పటి సీఎం, మా తండ్రి జనార్దన్ రెడ్డి కలిపారని తెలిపారు. తాను రాష్ట్ర పండుగ చేయించానని తెలిపారు. పోలేరమ్మ గుడి ముందు మా తల్లి రాజ్యలక్ష్మి పెద్ద ఆర్చి నిర్మించినట్లు చెప్పారు. పోలేరమ్మ జాతరలో మున్సిపాలిటీ నుండి 40 లక్షల రూపాయలు నిధులు తీసుకొని కౌన్సిలర్లను దర్శనాలకు పంపకుండా ఇబ్బంది పెట్టడం బాధాకరమన్నారు. జాతర రాష్ట్ర పండుగ ఎవరు చేయించారు. ప్రజలకు తెలుసునని తెలిపారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు తీవ్రంగా వ్యతిరేకత ఉన్నట్లు తెలిపారు. పోలేరమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. కాగా 23 వార్డు కౌన్సిలర్ శ్రీనివాసులు అనారోగ్యంతో పడుతుండడంతో ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట మునిసిపల్ వైస్ ఛైర్మన్ బాలయ్య, పట్టణ కన్వీనర్ ప్రసాద్ రెడ్డి, కౌన్సిలర్లు గోపాలకృష్ణ, కళ్యాణి, శంకరయ్య, పూజారి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని జన్మదిన పక్షోత్సవాల్లో భాగంగా ఆసుపత్రిలో పండ్లు పంపిణీ

చిల్లకూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



చిల్లకూరు మండలంలోని చింతవరం హాస్పిటల్ నందు పండ్లు పంపిణి కార్యక్రమం నిర్వహించారు. చిల్ల కూరు మండల అధ్యక్షులు వినమల ప్రవీణ్ కృష్ణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తులసింగారి నాగార్జున ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా కోడి పోలయ్య, డాక్టర్ ఎం.బాబు, మండల ఉపాధ్యక్షులు, మావిళ్ళ శ్రీనివాసులు జిల్లా ఎగ్జ్యూటివ్ మెంబర్, గోనె నాగార్జున గారు మాజీ మండల ప్రధాన కార్యదర్శి,మేకల నాగరాజు, ఎం. వెంకటేశ్వర్లు, డాక్టర్ ఏడుకొండలు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలనపై అవగాహన

గూడూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



గూడూరు పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఏడవ అదనపు జిల్లా జడ్జి వెంకట నాగ పవన్ మాట్లాడుతూ అట్రాసిటీ యాక్ట్ గురించి, పేదరిక నిర్మూలన గురించి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు చట్టాల పై అవగాహన కల్గి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి రాజేష్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సులోచన రాణి, ప్యానెల్ అడ్వకేట్ మహబూబ్ బాషా, గూడూరు బార్ మెంబెర్స్, కోర్ట్ సిబ్బంది ,పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## అఖిలభారత మహాసభలను జయప్రదం చేయండి- సిఐటియు

గూడూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

డిసెంబర్ 31, నుంచి 2026 జనవరి 4 వరకు ఐదు రోజులపాటు విశాఖపట్నంలో జరగనున్న సి.ఐ.టి.యు అఖిలభారత 18వ మహాసభలను జయప్రదం చేయాలని గూడూరు పట్టణ సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి బి.వి రమణయ్య పిలుపునిచ్చారు. ఆయన శనివారం చిల్లకూరు మండల పరిధిలోని తిక్కవరం సెక్టార్ అంగన్వాడి కార్యకర్తల సమావేశం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో అంగన్వాడి అధ్యక్ష, కార్యదర్శులు ఎ.ఇంద్రావతి, బి. ఎస్. ప్రభావతి ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం విశాఖపట్నంలో జరగనున్న సి.ఐ.టి.యు అఖిలభారత 18వ మహాసభలకు అంగన్వాడీ కార్యకర్తలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో తిక్కవరం అంగన్వాడి సెక్టార్ అధ్యక్ష, కార్యదర్శులు యం.మునికుమారి, ఎస్.కె.ఆసియా బేగం, కమిటి సభ్యులు వై.లక్ష్మి, పి.మానస తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు ఫ్లైఓవర్‌ను త్వరగా అందుబాటులోకి తీసుకురావాలి : ఎమ్మెల్యే పాశిం

గూడూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



ఫ్లైఓవర్ గూడూరు టౌన్‌లో ఉన్నప్పటికీ, ఇది మరింత ఉపయోగకరంగా ఉంటుంది మరియు గ్రామీణ ప్రజలకు వారి వ్యవసాయ వస్తువులను రవాణా చేయడం ద్వారా పెద్ద మార్గంలో సేవలు అందిస్తుంది, ఎందుకంటే ఆర్మ్ 1 గూడూరు రాజంపేట రోడ్, పాత మద్రాసుకలకత్తా రోడ్ ద్వారా విబీ 16కి కలుపుతోంది. ఆర్మ్ 2 పాలిచెర్లరాజుపాలెం, కొండాగుంట, నెర్నూరు, ఆర్మెనిపాడు, కాంద్ర, వెందోడు, జయంపు తదితర గ్రామాలను గూడూరు జయంపు రోడ్డు ద్వారా కలుపుతోంది. ఆర్మ్ 3 నెల్కాస్ట్ ఫ్యాక్టరీని కలుపుతోంది, ఇది ఎన్‌హెచ్16 ద్వారా భారతదేశం అంతటా ఉత్పత్తులను ఎగుమతి చేస్తోంది. చిల్లకూరు మండలానికి చెంది నసిలికా, ఇసుక. గూడూరు రైల్వే స్టేషన్ ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లాలోని ఒక పెద్ద రైల్వే జంక్షన్, ఇక్కడ చెన్నై, పుణ్యక్షేత్రం తిరుపతి విజయవాడ వైపు వెళ్లే చాలా రైళ్లు ఆగుతాయి. చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చే గ్రామీణ ప్రజలు ఆర్మ్ 2 ద్వారా సులభంగా రైల్వే స్టేషన్కు చేరుకుంటారు. అదేవిధంగా అనేక కార్యాలయాలు విద్యా సంస్థలు గూడూరు మున్సిపల్ హెడ్ క్వార్టర్లో ఉన్నాయి. గూడూరు మున్సిపాలిటీ చుట్టుపక్కల ఉన్న గ్రామీణ ప్రాంతాలకు సమీపంలో ఉనసందున, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వారి రోజువారీ అవసరాలైన వైద్యం, విద్య, మార్కెటింగ్ మరియు ఇతర అన్ని అవసరాలకు ఆర్ఓబి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. అందువల్ల ఈ ఫ్లైఓవర్ త్వరగా పూర్తి చేసేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

## వంద శాతం గర్భిణీ స్త్రీల నమోదు

### - పిహెచ్‌సిల్లో ప్రసవాల సంఖ్య పెంపు- వైద్యాధికారులకు కలెక్టర్ ఆదేశం

చిత్తూరు, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

ప్రతి పిహెచ్‌సి పరిధిలో గర్భిణీ స్త్రీల నమోదు వంద శాతం జరుగాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ వైద్యాధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశభవనం నుండి కలెక్టర్ సుమిత్‌కుమార్ ట్రైనీ కలెక్టర్ నరేంద్రపాడెల్ కలసి పిహెచ్‌సి వైద్యాధికారులు, జిల్లా వైద్యాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల నమోదు తప్పక చేయాలని, పిహెచ్‌సిల్లో ప్రసవాల సంఖ్య పెంచడానికి కృషి చేయాలని ఆదేశించారు. గర్భిణీ స్త్రీల నమోదు 12 వారాలకే తప్పక చేయాలని, ఇప్పటి వరకు 80 శాతం నమోదు పూర్తయ్యిందని, మిగిలిన 20 శాతం వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే రిజిస్ట్రేషన్ కాని వాటికి కారణాలతో సహా రాత పూర్వకంగా సంతకం చేసి కాపీ ఇవ్వాలని, హైరిస్క్ గర్భిణీ స్త్రీలు, టీనేజ్ గర్భిణీలను నమోదు చేసినప్పటి నుండి కాన్పుకు వారం రోజుల ముందు హాస్పిటల్‌లో చేర్పించే వరకు తప్పక ఫాలోఅప్ వుండాలని స్పష్టం చేశారు. కాన్పులు అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరిగేలా చూడాలని, గర్భిణీ స్త్రీలకు రక్తహీనత లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఇంప్రూ చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఎంహెచ్ఓ డాక్టర్ సుధారాణి, డిసిహెచ్ఎస్ డాక్టర్ పద్మాంజలి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ హనుమంతరావు, డాక్టర్ ప్రవీణ, డాక్టర్ అనూష, ప్రోగ్రాం అధికారులు, పిహెచ్‌సి డాక్టర్లు, సిహెచ్‌సి డాక్టర్లు, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## కలియుగ కల్పవల్లీ...శాఖాంబరీ నమోస్తుతే...!!

బోయకొండ(చౌడేపల్లి), సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



శివుని పట్టపు రాణిగుణమని శాఖాంబరీదేవికా నమోస్తుతే అంటూ భక్తులు అమ్మవారిని దర్శించుకొ న్నారు. శక్తిస్వరూపిణీ బోయకొండ గంగమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా మహోత్సవాల్లో భాగంగా 5వ రోజైన శనివారం అమ్మవారు శాఖాంబ రీదేవిగా అవతారమెత్తారు. ఉదయాన్నే వేద పండి తులు, అర్చకుల ఆధ్వర్యంలో విశేషాభిషేకం, వివిధ రకాల పండ్లు, కూరగాయలతో అలంకరణ గావించారు. తిరుపతి వేణుగోపాల్‌రెడ్డి, సుగుణ, జ్యోతమ్మ, చౌడేపల్లి మాజీ ఎంపిపి శ్రీరామ్ రెడ్డిప్రకాష్, పద్మావతమ్మ, శ్రీనివాసులు, సుమలత, శబరీష్‌గ్యాస్ ఏజెన్సీస్ విజలాపురం మోహన్‌బాబు, పద్మజ, పుంగనూరు మహేంద్ర, రాధాదేవిలు ఉభయదారులుగా వ్యవహరించారు. వారిచే ఆలయ ప్రాంగణంలో హోమాది కార్యక్రమాలు నిర్వహించారు. ఇఓ, ఉప కమీషనర్ ఏకాంబరం, ఆలయ అధికార, అర్చక, సిబ్బంది సేవలందించారు.

## తిరుమల, కాణిపాకం, కీలపట్లకు కూరగాయలు వితరణ



పలమనేరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:

తిరుమలలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా వెంగమాంబ అన్నదాన సత్రానికి, కాణిపాకం వినాయకుని గుడిలో నిత్య అన్నదానానికి, కీలపట్ల కోనేటిరాయ స్వామి గుడిలో నిత్య అన్నదానానికి పలమనేరు మార్కెట్ కమిటీ నుండి శనివారం 14 టన్నుల కూరగాయలు వితరణగా పంపారు. ఇందులో 10 టన్నులు తిరుమలకు, 3 టన్నులు కాణిపాకంకు, రెండు టన్నులు కీలపట్ల గుడికి అందజేశారు. ఈ సందర్భంగా దాతలు రవి, మురుగన్ మాట్లాడుతూ కర్నాటక రాష్ట్రం సరిహద్దులోని వడ్డిపల్లె, కోలారు, మదనపల్లె మార్కెట్ల నుండి సేకరించిన కూరగాయలు అన్నదానానికి అందజేశామన్నారు.

## శివయ్య సేవలో మధ్యప్రదేశ్ ఉపముఖ్యమంత్రి



శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం మధ్యప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి రాజేంద్ర శుక్లా కుటుంబసభ్యులతో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు. ఆయన ఆలయం దక్షిణ గోపురం వద్దకు రాగా వారికి ఆలయ మర్యాదలతో వేదపండితులతో స్వాగతం పలికారు. ఆయనతో పాటు హథీరాంజీమఠం మఠా ధిపతి మహంతు ఓం ప్రకాష్ ఉన్నారు. శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. ఆలయాధికారులు ఎఇఓలు మోహన్, విద్యాసాగర్‌రెడ్డి, పర్యవేక్షకులు నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం నాయుడు, ఎపిఆర్ఓ రవి,శేఖర్‌లు పర్యవేక్షించారు.

## తిరుచ్చి వాహనంపై "శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వెంకన్న"



చంద్రగిరి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వెంకన్న తిరుచ్చి వాహనంపై తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా ఆలయ అర్చకులు స్వామివారిని వేకువజామున సుప్రభాత సేవతో మేల్కొలిపి, తోమాల అర్చనాధి నిత్యకైంకర్యాలను ఆగ మోక్తంగా నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత స్వామి వారి ఉత్సవమూర్తులకు విశేష అలంకరణ గావించి తిరుచ్చి వాహనంపై ఊరేగించారు. పెరటాశి మాసం రెండవ శనివారం కావడంతో పెద్దఎత్తున భక్తులు స్వామివారి వాహన సేవలో పాల్గొని గోవింద నామస్మరణలతో ఆలయ ప్రదక్షిణ గావించారు.

## 2029 నాటికి రెండవ దశ ఐఐటి పనులు పూర్తి

శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

తిరుపతి ఐఐటిలో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో చేపట్టిన రెండవ దశ పనులు 2029 నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వరన్ కోరారు.శనివారం భారత ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్ విధానంలో రెండవ దశ పనులకు భూమి పూజలు జరిపారు.జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్, ఎంపి మద్దెల గురుమూర్తి ముఖ్యఅతిథులుగా హాజరైన కార్యక్రమాలకు డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్ సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

### భారత ప్రధాని చే వర్చువల్ ప్రారంభం

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు వద్ద ఏర్పాటు చేసిన తిరుపతి ఐఐటిలో రెండవ దశ పనులకు రూ.2313 కోట్లు నిధులు మంజూరు చేసారు.ఇందులో భవనాల నిర్మాణానికి రూ.1250కోట్లు కేటాయించారు.ఈ నిధులతో చేపట్టే పనులకు భారత ప్రధాని నరేంద్రమోదీజీ ఒరిస్సాలోని జార్జిగూడలో శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌లు విజయవాడ నుంచి వర్చువల్ విధానంలో పాల్గొన్నారు.శనివారం దేశ వ్యాప్తంగా ఉన్న 8 ఐఐటిలో 11వేల కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు.ఈ సందర్భంగా కలెక్టర్ తిరుపతి ఐఐటి అధికారుల పని తీరును ప్రశంసించారు.అభివృద్ధికి సంబంధించి కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం 1800 మందికి వసతి ఉందన్నారు. నేడు చేపట్టిన పనులను 2029కల్లా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమాల్లో ఇంజనీరింగ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బిఎస్‌రెడ్డి, బ్రిగేడియర్ డాక్టర్ కృష్ణకుమార్, రిజిస్ట్రార్‌లు, డీన్‌లు ప్యాకల్టీలు సిబ్బంది పాల్గొన్నారు.

## చేతిలో ఛర్నాకోలు,యోగదండం

## "రాజమన్నార్"గా మలయప్ప అభయం





తిరుమల,సెప్టెంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:

చేతిలో ఛర్నాకోలు...మరోచేతిలో యోగదండం కలిగి రాజమన్నార్‌అలంకారంలో ఏడుకొండల వేంకటేశ్వ రుడు ఉభయదేవేరులతో కల్పవృక్షవాహనంపై భక్తులనుకటాక్షించారు. క్షీరసాగరమథనంలో విలువైన వస్తువులెన్నో ఉద్భవించాయి. వాటిలో కల్పవృక్షం ఒకటి. ఈ చెట్టునీడన చేరినవారికి ఆకలిదప్పులుండవు. పూర్వజన్మస్మరణ కూడా కలుగుతుంది. ఇతర వృక్షాలు తాము కాచిన ఫలాలు మాత్రమే ప్రసాదిస్తాయి. కల్పవృక్షం వాంఛిత ఫలాలన్నిటినీ ప్రసాదిస్తుంది. శనివారం ఉదయం మలయప్ప స్వామి నాలుగు మాడవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారినిదర్శించుకున్నారు.ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి,దివాకర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నరేశ్, శాంతారాం, టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్ దంపతులు,తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, సివిఎస్ఓ మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, అర్చకులు ,వేదపండితులు పాల్గొన్నారు.

## ఆలయ సిబ్బందికి వేమిరెడ్డి వస్త్రబహుకరణ



తిరుమల,సెప్టెంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:

సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమల ఆలయంలోని పోటు సిబ్బంది, వాహనం మోతదారులు,మేళంసిబ్బంది, కల్యాణకట్ట క్షురకులకు బోర్డు సభ్యురాలు, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వస్త్రబహుకరించారు. శనివారం సాయంత్రం వైభవోత్సవమండపంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు ఈ వస్త్రాలను పంపిణీ చేశారు.గత 8సంవత్సరాలుగా బ్రహ్మోత్సవాల్లో స్వామివారిఆశీస్సులతో విజయవంతంగా ఈ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ఆలయ పేష్కార్ రామకృష్ణ, పోటు పేష్కార్ మునిరత్నం ఉన్నారు.